Date: 20.03.2023	**Publication:** Andhra Prabha
Page no: 7	**Edition:** Hyderabad
Headline : Key points in health insurance	

హెల్త్ ఇన్సూరెన్స్‌లో తెలుసుకోవాల్సిన అంశాలు

'హెల్త్ ఇన్సూరెన్స్ అనేది ఒక అవసరం, ఎందుకంటే ఇది వైద్య ఖర్చులు, హాస్పిటలైజేషన్ ఖర్చు అంబులెన్స్ ఛార్జీలు వంటివి కవర్ చేయడం ద్వారా అత్యవసర వైద్య పరిస్థితిలో ఇన్సూర్ చేయబడిన వ్యక్తికి కీలకమైన ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. ప్రొడక్ట్ వివిధ ఉపనిబంధనలు, సూక్ష్మమైన అంశాల గురించి పాలసీదారులకు సరైన అవగాహన ఉండదు. క్లెయిమ్ సమయంలో ఇది తరచుగా గందరగోళాని, అసంతృప్తికి దారితీస్తుంది. తరచుగా పొరబడే, క్లెయిమ్ పై గణనీయమైన ప్రభావం చూపే అటువంటి ఉపనిబంధనలలో ఒకటి 'గది అద్దె పరిమితి. ఇది క్లెయిమ్లు పై ఎలా ప్రభావం చూపుతుందో తెలుసుకోవాలని బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ టీమ్ హెడ్ భాస్కర్నేరుర్కర్ కోరారు. గది అద్దె పరిమితి అనేది ఆసుపత్రిలో మీ ఇన్సూరర్ భరించే గరిష్ఠ పరిమి తి మొత్తాన్ని సూచిస్తుంది. సాధారణంగా, గది అద్దె పరిమితి పాలసీ ఇన్సూర్ చేసే మొత్తంలో శాతం రూపంలో పేర్కొనబడుతుంది. ఉదాహరణకు, గది అద్దె పరిమితి ఇన్సూర్ చేయబడిన మొత్తంలో 1శాతం ఉంటే, 5,00,000కు ఇన్సూరెన్స్ తీసుకుంటే, అప్పుడు గది అద్దె రూ. 5,000 కు పరిమితం చేయబడుతుందని ఆయన తెలిపారు. కొన్ని పాలసీలు గది అద్దె పరిమితిని సంఖ్య రూపంలో కూడా పేర్కొంటా యి. ఉదాహరణకు, పాలసీ గది అద్దె పరిమితిని రూ. 3,000గా పేర్కొనవచ్చు. కొన్ని ఇన్సూరెన్స్ సంస్థలు ట్విన్ షేరింగ్ గదులు లేదా సింగిల్ ప్రైవేట్ గదులు లేదా నాన్‌డీలక్స్ వంటి గదుల రకంపై కూడా అద్దె పరిమితిని పెడుతున్నాయి. ఏ విధంగా ఇవ్వబడినా, గది అద్దె నిబంధన పాలసీ కాపీలో స్పష్టంగా పేర్కొనబడుతుంది. ఇన్సూర్ చేయబడిన వ్యక్తి గది అద్దె పరిమితిని మించినప్పుడు ఏమి జరుగుతుంది? పాలసీలో పేర్కొన్న గది అద్దె పరిమితిని ఇన్సూర్ చేయబడిన వ్యక్తి మించితే, అప్పుడు క్లెయిములను సెటిల్ చేసే సమయంలో 'దామాషా మినహాయింపులు' అనే భావన అమలులోకి వస్తుంది. ఈ ఉపనిబంధన ప్రకారం, గది అద్దె పరిమితి మించి పోయిన అదే నిష్పత్తిలో ఇన్సూరర్ అన్ని 'సంబంధిత వైద్య ఖర్చులు' నుండి దామాషా పద్ధతిలో మినహా యింపును చేస్తారు. దీనిని గది అద్దె సహచెల్లింపు అని పేర్కొంటారు. దీని కారణం ఏమిటంటే, ఆసుపత్రిలో డాక్టర్ సందర్శనలు, ఆపరేషన్ ఛార్జీలు లేదా పరీక్షలు నేరుగా గది అద్దెతో అనుసంధానించబడి ఉంటాయి. ఇది ఎంచుకున్న గది కేటగిరి ప్రకారం మారతాయి. ఒక సర్జరీకి ట్విన్‌షేరింగ్లో రూ.15,000 ఖర్చు అవ్వచ్చు. అదే సర్జరీకి సింగిల్ ప్రైవేట్ ఏసి గదిలో రూ.20,000, సూట్ గది వంటి అధిక కేటగిరి కోసం రూ.1 లక్ష వరకు ఖర్చు అవ్వచ్చు. ఒక ఉదాహరణ సహాయం తో దీనిని అర్థం చేసుకుందాం. ఒక వ్యక్తికి రూ.3 లక్షల ఇన్సూర్ చేసిన పాలసీ ఉంది. గది అద్దె పరిమితి ఇన్సూర్ చేయబడిన మొత్తంలో 1శాతంగా ఉంది, అంటే గది అద్దె ఒక రోజుకి రూ.3,000 అవుతుంది. ఈ వ్యక్తి ఆపరేషన్ చేయించుకునేందుకు మూడు రోజులపాటు ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. గది అద్దె నిబంధన తెలియని అతను రోజుకు రూ. 4,000 ఉండే గదిలో ఉన్నారు. ఇన్సూరెన్స్ కంపెనీ 3 రోజులపాటు గది అద్దె కోసం రూ.9,000 చెల్లిస్తుంది. అదనపు 3,000 ఇన్సూర్ చేయబడిన వ్యక్తి స్వంత ఖర్చుతో చెల్లించాల్సిన అవసరంలేదు. ఈ మొత్తాన్ని అన్ని సంబంధిత వైద్య ఖర్చులపై దామాషా పద్ధతిలో మినహాయింపులు చేస్తారు. ఈ ఉదాహరణ ప్రకారం అన్ని సంబంధిత వైద్య ఖర్చులపై 75శాతం (అనుమతించబడిన గది అద్దె / వాస్తవ గది అద్దె 100) దామాషా మినహాయింపు ఉంటుంది. కాబట్టి, సర్జరీ ఖర్చు రూ. 50,000 అయితే, దామాషా మినహాయింపు తర్వాత అది రూ.37,500 అవుతుంది. అదే విధంగా, డాక్టర్ సందర్శన ఛార్జీ రూ.20,000 అయితే, దామాషా పద్ధతిలో తగ్గింపు తర్వాత అది రూ.15,000 అవు తుంది. గది అద్దె ఛార్జీల విషయంలో, రూ.12, 000కు బదులుగా రూ.9,000 చెల్లించబడు తుంది. ఔషధాల పై దామా షా మినహాయింపు విధించబడ దు. ఎందుకంటే ఔషధాలు ఎంఆర్‌పీపై విక్ర యించబ డతాయి. ఇవి సంబం ధిత వైద్య ఖర్చుల లో ఇవి భాగం గా ఉండవు. దామాషా ఉపనిబం ధన అనేది కన్స్యూమబుల్స్, ఇంప్లాంట్లు, వైద్య పరికరాలు వంటి వాటి కోసం అయ్యే ఖర్చుల కు వర్తించదు. ఐసీయూ ఛార్జీలకు దామాషా ఉపనిబం ధన వర్తించ దు. ఈ విషయాలను అందరూ తెలుసు కోవ డం ముఖ్యమని ఆయన చెప్పారు. ఎందుకంటే సాధార ణంగా, ఐసియులో వివిధ కేటగిరీలు ఉండవు. గది అద్దె ఉపనిబంధన పరిధి మేరకు క్లెయి మ్‌లను ప్రభావితం చేస్తున్నందున, దాని పరిమితిని అంచనా వేసి తదనుగుణంగా పాలసీ ప్రకారం ఉప పరిమితి లోపు ఉన్న గదిని ఎంచుకోవాలి. ఇలాంటి సందర్భాల్లో మీరు నిశ్చింతగా ఉండవచ్చు, ఎందుకంటే అనేక ఇన్సూరెన్స్ సంస్థలు వివిధ నగరాల్లో సమకాలీన గదిఅద్దె ధరలకు అనుగుణంగా పరిమితిని ఉంచుతున్నారు. గది అద్దె పరిమితిని తొలగించే మార్గం ఉంది. కొన్ని ఇన్సూరెన్స్ సంస్థలు యాడ్‌ఆన్ రూపంలో 'గది అద్దె చెల్లింపు మినహా యింపు'ను అందిస్తున్నాయి. ఈ మినహాయింపు నామమాత్రపు ప్రీమి యంతో పాలసీలో గది అద్దె పరిమితులను తొలగిం చడానికి సహాయపడుతుంది. ప్రత్యామ్నాయంగా మీరు గది అద్దె పరిమితి లేని పాలసీలను కూడా శోధించవచ్చు. గది అద్దె పరిమితి ఎలా పనిచేస్తుందో, అది క్లెయిములను ఎలా ప్రభావితం చేస్తుందో తెలుసు కాబట్టి, హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీని కొనుగోలు చేసేటప్పుడు ఈ ఉపనిబంధనను గమనించాలని ఆయన కోరారు. పాలసీ నిబంధనలు, షరతులను తెలుసుకోవడం ఉత్తమం, ఎందుకంటే ఇది క్లెయిమ్ సమయంలో గందరగోళం, వివాదాన్ని నివారించ డానికి సహాయపడుతుందని పేర్కొన్నారు.